ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 30 ఏప్రిల్, 2025 | పేజీలు : 08

## ఎల్లవేళలా 'భూభారతి' శ్రీరామరక్ష


వివరాలు మెయిన్‌లో...

# కాంగ్రెస్ అంటేనే సంక్షేమం

**మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్**

**నెల రోజుల్లో ఆలేరు చెరువు గండి పనులు పూర్తి**

**చెరువు గండి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కాంగ్రెస్ అంటేనే సంక్షేమమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలో ఎఫ్‌డిఆర్ నిధులతో మంజూరైన సుమారు రూ.49, 50,000 వ్యయంతో చెరువు గండి పనులను ఎమ్మెల్యే మురళీనాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చెరువు గండి పూడ్చడంతో పాటు చెరుపై ఉన్న పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించి తూము క్లీనింగ్ పనులు కూడా చేయాలని అధికారులకు సూచించారు. నెల రోజుల్లో ఆలేరు చెరువు గండి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.


వివరాలు మెయిన్‌లో...

## 15 రోజుల్లో భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

# భూభారతితోనే పారదర్శకత



**సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం భూభారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అదనపు కలెక్టర్ మాదురితో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమేలక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్‌ఓఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జన్మదిన సందర్భంగా చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబందిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తానని ఋణమాఫి, ఉచిత విద్యుత్, జీరో విద్యుత్, బిల్లు సన్నలకి బోనస్ సన్న బియ్యం ఉద్యోగ అవకాశాలు, కల్పించిందని అన్నారు. భూభారతిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీఓ అశోక్ చక్రవర్తి , రెవెన్యూ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు ,రైతు సంఘాల ప్రతినిదులు రైతులు, ప్రజలు సం బందిత అదికారులు పాల్గొన్నారు.

## మేడే వేడుకలకు ముస్తాబైన కొమురయ్య భవన్




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**
కార్మికుల విజయానికి, ఐకమత్యానికి తిరుగుబాటుకు చిహ్నంగా జరుపుకునేదే మేడే అందులో భాగంగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఏఐటీయూసీ కొమురయ్య భవనం 139వ మేడే వేడుకలకు ఎరుపు రంగుతో విద్యుత్ కాంతులతో దీపాలతో ఎర్ర జెండా తోరణాలతో ముస్తాబయింది. మే 1న జరిగే పండుగకు ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించబోతుంది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సుమారు పదివేల మంది కార్మికులు వివిధ హోదాల్లో సింగరేణిలో పని చేస్తున్నారు. అదే విధంగా బిల్డింగ్ రంగం అసంఘటిత రంగం, వ్యవసాయ కార్మిక సంఘాలతో జిల్లా వ్యాప్తంగా సిపిఐతో పాటు ఈ ప్రాంతంలో ఏఐటీయూసీ బలంగా ఉంది. అదే విధంగా భూపాలపల్లి పట్టణంలో పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటీయూసీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై కార్మిక సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తుంది. పేదల పక్షాన నిలబడి నికార సైన ఉద్యమాలు చేస్తున్న సంఘం ఏఐటీయూసీ కే దక్కుతుంది.

# ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన వేగవంతం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి**
ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ కిరణాలు, పింఛన్లు, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్, జల శక్తి అభియాన్ అమ్మ ఆదర్శ పాఠశాల్లో పెండింగ్ పనులపై సంబందిత అధికారులు, ఎంపిడిఓ, ఎంఈఓ లు, ఎంపిఓలు, ఏఈలు, డిఈలు, ఈఈలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లపథకం కింద నిరుపేదలకు సొంత ఇళ్లను అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్న తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో లక్షా 45వేల 856 ధరకాస్తులు వచ్చాయని వీటిలో లక్షా 45వేల 417 ధరఖాస్తులను సర్వే చేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న మిగిలిన వాటి పరిశీలన ప్రక్రియను వేగవంతం చేస సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ రోజుకు ఆ రోజు సర్వే చేసి లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలన ఎంపిడిఓలకు సూచించారు. ఇందులో భాగంగా అనర్హులు ఎట్టి పరిస్థితిలోనూ ఉండకూడదని, అర్హులను మాత్రమే గుర్తించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అంత్యంత కీలకమైన రాజీవ్ యువ వికాసం పథకాన్న ప్రారంభించిందన్నారు. జిల్లాలో 27వేల 979 ధరఖాస్తులు వచ్చాయని ఇందులో 22వేల 854 ధరఖాస్తులకు సంబందించి మండల, మున్సిపాల్టీల్లో ధృవపత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. కేటగిరిల వారిగా పరిశీలనను త్వరగా పూర్త చేసి సిబల్ స్కోర్ కోసం బ్యాంక్‌లకు పంపించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో గుర్తించిన మౌళిక వసతుల కల్పన పనుల్లో బాగంగా పెండింగ్ పనులను మే 5వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లిదండ్రులకు తెలియజేసి ఎక్కువ మంది హాజరయ్యే విధంగా చూడాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో 104 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని, 87 కేంద్రాల్లో అభివృద్ధి పనులు గుర్తించగా పెండింగ్ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణ పనులను, జలశక్తి అభియాన్ పనులకు వేగవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆయా పనుల్లో వేగం పెంచాలన్నారు. పంఛన్ల కింద శాశ్వత వలస పింఛన్లు మరణించన వారికి ఎప్పటికి అప్పుడు నవీకరించాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్‌డిఏ పిడి వసంత, గృహనిర్మాణ శాఖ పిడి మాత్రునాయక్, పిఆర్ ఈఈ శ్రీనివాసరావు, డిఈఓ రమేష్, డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, ఎల్డీఎం శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవిలత, డివిఎస్‌డిఓ విక్రమ్, బిసి సంక్షేమ అధికారి రవీందర్, డీడబ్ల్యూ ఫ్లోరెన్స్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మేడేకు సిద్ధం



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో సీపీఎం, సీఐటీయూ జెండాలు ఆవిష్కరించాలని మేడే కార్యక్రమంలో కార్మికులు, రైతాంగం, కూలీలు, ప్రజలందరు పాల్గొని మేడేను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కమిటి సమావేశం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, గడ్డం యాదగిరి, ఉప్పలయ్య, మైసయ్య, సుమ, శ్రీను, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చందన సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** చందన సమాఖ్య మండల స్థాయి సమావేశం మండల కేంద్రంలోని సమా ఖ్య కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పులిపంపుల మమత, ఉపాధ్యక్షురాలిగా కొలుపుల లక్ష్మి , కార్యదర్శిగా మునిగొండ శారద, సహాయ కార్యదర్శిగా అమృతం యమున, కోశాధికారిగా శైలజలను ఎన్నుకున్నారు. డీపీఎం ఐబీ వరలక్ష్మి ,ఆర్ఎం ఎస్ఎన్ నిర్మల, ఏపీఎం వెంకటరెడ్డి, నాగేశ్వర రావు, సీసీ సోమనారాయణ, శంకర్, సుదర్శన్, ఎంఎస్ మాజీ అధ్యక్షురాలు నల్ల ఉమ, సంధ్య, వెంకన్న, వెంకట్, తదిరులు పాల్గొన్నారు.

## మేడే గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం / నర్సంపేట :** స్థానిక నర్సంపేట పట్టణంలో మంగళవారం సివిల్ సప్లైగోదాంప్రాంగణంలోహమాలీ కార్మికుల అధ్యక్షులు కే. నర్సింగం ఆద్వర్యంలో మేడే ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ చేశారు.ఆయన మాట్లాడుతూ జెండా ఆవిష్కరణతో ప్రతి కార్మికుడి హక్కుల సాధనకై పోరాట పోరులో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తగట్టు నర్సింగం, కిషోర్, మహేందర్, శివ, రాజు, సతీష్, ప్రభాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో మనువాదాన్ని ప్రతిఘటించండి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మహాత్మా జ్యోతిబా పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని, వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని, వారు చూపిన మార్గములో నేటితరం మనువాదంపై మహోద్యమం చేపట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ టీఎస్ యుటిఎఫ్ భవన్ లో కేవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షత వహించారు.ప్రధాన వక్తగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశంలో ఒక కులానికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని, ఆధునిక భారతానికి నిర్మాతలు అనే విషయాన్ని నేటితరం మర్చిపోతుందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం దశరథ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, జిల్లా నాయకులు ముడుసు నారాయణ, జి అశోక్, దానబోయిన రాంబాబు,గాదె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుకర్ణ రెనుకుంట్ల చందర్, కొడేపాక సదయ్య, వేల్పుల రవి, వేలు సుమన్, కుమ్మరి రవీందర్, కుమారస్వామి, లతీఫ్ మల్లయ్య, యాకయ్య, విజయ సుభద్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** హనుమకొండలోని శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవములు ఈ సంవత్సరం 29 మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు మే 10 వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడుతాయి. బ్రహ్మోత్సవాల తొలి రోజు మంగళవారం ఉదయం 9:00 గంటలకు, ఉభయ దాతలుగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు,ఉదయం అంకురార్పణ కార్యక్రమం, గణపతి సేవ, సాయంకాలం సుబ్రహ్మణ్యేశ్వర సేవ నిర్వహించారు. బ్రహ్మశ్రీ భద్రకాళి ప్రధానార్చకులు శేషయ్య ద్వారామున్నూరు కాపు సంఘం పట్టు వస్త్రాలు పూలు పండ్లు అందజేశారు.వరంగల్ ఉమ్మడి జిల్లాఅధ్యక్షుడు కటకం పెంటయ్య, సలహాదాలను ఈవి శ్రీనివాస్ దంపతులు,10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల రవి కుమార్, రాష్ట్ర నాయకులు గైనని రాజన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుకారి శ్రీధర్, ఉపాధ్యక్షులుశ్రీనివాస్,కోశాధికారిపూజారి సత్యనారాయణ, మాందాటి మనోజ్‌కుమార్,తోట నవీన్‌కుమార్, బక్కి రాజకుమార్, కందుల సృజన్‌కాంత్, ఏనుగుల రాజేంద్ర ప్రసాద్ దైవప్రసాద్, వరంగల్ కోఆర్డినేటర్ పోతు కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు దామర శెట్టి ఉత్తరయ్య, నాగిశెట్టి ప్రసాద్, కోటేశ్వరమ్మ, ఒగ్గిలి శెట్టి అనిల్, సాగర్ల శ్రీనివాస్, మాడిశెట్టి వరుణ్, కర్రు వెంకటేశ్వర్లు, తోట కనక రాములు, తోట ప్రకాష్, కోంద్ర సతీష్, పోలు లక్ష్మ ణ్ , కొండా లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## పర్ష సాయిరాం కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణంలోని 21వ వార్డు కుర్మవాడలో నివాసం ఉంటున్న పర్ష మల్లయ్యలక్ష్మి దంపతులు కుమారుడు పర్ష సాయిరాంకు అండగా ఉంటామని మాజీ ఎంఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హామీ ఇచ్చారు. తన కొడుకుకు 30 ఏండ్లు వచ్చినా నడవడం లేదు, కదలడం లేదంటు పర్ష మల్లయ్య లక్ష్మి లు సోమవారం గ్రీవెన్స్‌లో సహాయం కోసం అర్జించారు. ఈ విషయమై మంగళవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ నాయకులు వారి ఇంటికి వెళ్లి పరమార్శించారు. తన కొడుకు సాయిరాం పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. సొంత ఇళ్లు లేకపోవడం, ఆర్ధికంగా కొడుకు భారం కావడం వంటి విషయాలు తెలుసుకున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వెంటనే ఆర్‌డిఓ గోపిరాం, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లును పిలిచి మాట్లాడారు. అన్ని అర్హతులు ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని, వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. సాయిరాం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, వార్డు అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, బోరెల్లి సిద్దులు, పర్వతాలు, మధు, మంగ సత్యం, బాలచందర్, శేఖర్ యాదవ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

## దళితుల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**ప్రజాపక్షం/మంగపేట:** బుచ్చంపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ దణసరి అనసూయ సీతక్క చొరవతో జిల్లాలోని అత్యధికముగా 50 లక్షల రూపాయల సిసి రోడ్స్ డ్రైనేజీల నిర్మాణమునకు బుచ్చంపేట గ్రామానికి నిధులు .మంజూరు చేయడం జరిగినది. దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం అని దళిత వాడాల్ని సిసి రోడ్లతో అభివృద్ధి చేస్తు నందుకు ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశానుసారంగా మైల జయరాం రెడ్డిల సూ చనల మేరకు గ్రామంలో మంగళవారం సిసి రోడ్స్ డ్రైనేజ్‌లకు శంకుస్థాపన చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి నాగయ్య ఆధ్వర్యంలో సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. హ్యూమెన్ రైట్ ఛైర్మన్ బండ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యదర్శి ఎంపెల్లి సమ్మయ్య, పల్లె శోభన్ బాబు తూడి భగవాన్ రెడ్డి హైదయతుల్లా ఎడ్ల నరేష్, బాసరికానీ హరికృష్ణ ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రజాప్రభుత్వ పాలనలో రైతాంగ సంక్షేమానికి కవచముల రైతులను కాపాడుకునేది కాంగ్రెస్ పార్టీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని నైన్ పాక, జడల్ పేట,దూత్ పల్లి గ్రామాలలో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసియంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతు రైతులు మద్దతు ధర పొందలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకు వస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఏఎంసీ చైర్ పర్సన్ కుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, కాంగ్రెస్ పార్టీ నేతలు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన ఇంతల కుమారస్వామి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ రాంచరణ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన కుమారస్వామి ఇల్లు నిర్మించేందుకు ఒక ప్రైవేట్ బ్యాంక్ నుండి హౌసింగ్ లోన్ తీసుకుని ఇల్లు నిర్మించుకున్నాడన్నారు. ఆ లోన్ ఈఎంఐ పద్ధతిలో చెల్లించే క్రమంలో కొద్ది రోజుల నుండి అతనికి ఆర్థిక ఇబ్బంది ఉండడంతో చెల్లించలేకపోయాడన్నారు.తన కుమారులు కూడా సహకరించకపోవడంతో ఆయన మానసిక వేధనతో ఆదివారం తన వ్యవసాయ పొలం దగ్గర గుర్తుతెలియని పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయిస్తున్న క్రమంలో అదేరోజు రాత్రి మృతిచెందాడన్నారు. మృతుని భార్య కోమల పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు తనిఖీ




**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని శాతాపురం, తొర్రూర్, దర్దేపల్లి, వల్మిడి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఆలస్యం చేయవద్దని కొనుగోలు నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహశిల్దార్ నాగేశ్వరాచారి, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మైసిరెడ్డి, ఎండీ సత్యనారాయణ, ఆర్ఐ రాకేష్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సాంప్రదాయాలకు దోహదం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు దోహదపడుతాయని కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని విస్నూర్ గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి ఎల్లమ్మ తల్లి పండుగ గుడికుంట తండాలో దుర్గామాత ఉత్సవాలలో ఆమె హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టి అద్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు యాకయ్య, రవీందర్‌రావు, రాఘవరావు, ఉపేందర్, భాస్కర్, శ్రీనివాస్, ఎండీ మదార్, ఐలేష్, ఎల్లయ్య, భోజ్య నాయక్., వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## పసి ప్రాణాలను కాపాడండి

**ప్రజాపక్షం / కొత్తగూడ :** మైనర్ అబ్బాయిలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల భారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి పిల్లల తల్లిదండ్రులు చిన్నారులకు వాహనాలు ఇవ్వొద్దని, పసి ప్రాణాలు కాపాడాలని స్థానిక ఎస్ఐ పి కుశకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మైనర్ అబ్బాయిల డ్రైవింగ్ పై పోలిసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్ఐ కుశకుమార్ మాట్లాడుతూ పాఠశాలలకు సెలవుల కారణంగా చిన్నారులకు వాహ నాలు ఇస్తూ వారి ఓవర్ స్పీడ్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. మైనర్ అబ్బాయిలకు వాహనాలు ఇస్తే అట్టి వాహనాలు సీజ్ చేసి,వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.మరికొందరు అబ్బాయిలు మద్యానికి బానిసలై ద్విచక్ర వాహనాలను ఓవర్ స్పీడ్‌తో నడుపుతూ ఎదురుగా వస్తున్న వాహనాలను, బాటసారులను ఢీ కొట్టి ప్రాణాలు కోల్పోయి వారి కన్నవారికి కడుపుకోత మిగిలిస్తున్నారన్నారు.పిల్లల కార్యకలాపాలపై తమ తల్లిదండ్రులు ప్రత్యేక చొరవచూపి రోడ్డు ప్రమాదాలను నివారించి, పసి ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ, భరత్, ప్రశాంత్,బోజ్యాలతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో లేబర్‌కోడ్ల రద్దు కోసం పోరాడాలి




**ప్రజాపక్షం/దుగ్గొండి:** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వం గత 139 ఏళ్ల క్రితం 8 పని కోసం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిందని ఆ ఉద్యమాలను చూసి భయ కంపితులైనటువంటి రాజ్యం కాల్పులు సరిపడంతో దాదాపు 10 మంది కార్మికులు అమరత్వం పొందారని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకుడు జక్కుల తిరుపతి, భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికుల నెత్తురులో తెల్లని వస్త్రాన్ని ముంచి ఎర్ర జెండా ఎగురవేయడం జరిగిందని ప్రపంచ వ్యాప్తంగా ఆనాటి నుంచి కార్మిక వర్గం తమ ఫ్యాక్టరీల్లో 8 గంటలు పనిచేస్తున్నారని కాని మనదేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం 12 గంటల పని దినాలను, 44 కార్మిక చట్టాలను సవించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం వల్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు 12 గంటల పాటు పని చేయాల్సి వస్తుందని ఇప్పటికే దేశంలో బీజేపీ ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉండి 12 గంటల పని దినాలను అమలుచేయాలని చూస్తుందన్నారు. గత ఏడాది దేశ రాజధానిలో సాగు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారత రైతాంగం నడిపిన పోరాటాలు దేశ ప్రజలకు స్ఫూర్తినిచ్చాయని ఆ వెలుగులోనే నేటి కార్మిక వర్గం ఉద్యమించాల్సినవసరం ఉందన్నారు. మోడీ వినాశకర పాలనకు వ్యతిరేకంగా 139వ మేడే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ అధ్యక్షుడు గట్టిగొప్పుల ఐలయ్య, ఉపాధ్యక్షుడు బొమ్మడపైన రాజేందర్, కోశాధికారి కానుగుల కోటి, మాదారపు సాంబయ్య, బొమ్మెరబోయిన నర్సింహస్వామి, పింగిలి రవీందర్, పిడుగు రాజు, పొన్నం ప్రేమ్‌సాగర్, నీరటి రమేశ్, గొల్లన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జల సిద్ధాంతకర్త విద్యాసాగర్‌రావుకు నివాళి




**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ జల సిద్ధాంత కర్త ఆర్ విద్యాసాగర్ రావు అని మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.విద్యాసాగర్ రావు వర్ధంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ విద్యాసాగర్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...ఆయన కేంద్ర జల కమిషన్‌లోని జల వనరుల మంత్రిత్వ శాఖకు చీఫ్ ఇంజనీర్ గా పని చేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఆయన తెలంగాణ ప్రభుత్వానికి నీటిపారుదల సలహాదారుగా పని చేసిన ఆయన తెలంగాణలోని నీటిపారుదల ప్రాజెక్టులపై విశేషమైన అవగాహన, రూపకల్పనలు చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతానికి నీటి కేటాయింపులో అన్యాయాలను ఎత్తిచూపడంలో కీలకపాత్ర పోషించారని,తెలంగాణలో నీటిపారుదల రంగానికి ఆయన చేసిన అపారమైన కృషికి గాను డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఆర్. విద్యాసాగర్ రావు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అని పేరు పెట్టారని గుర్తు చేశరు. పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్ చెన్నం మధు, డివిజన్ ప్రెసిడెంట్ అనిల్, మైనార్టీ నాయకులు నాయీముద్దీన్, నాయకులు వెంకన్న, వినీల్ రావు, రమేష్,రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, రఘు, సంపత్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 1న లింగారెడ్డి విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మే 1న ఉదయం 10 గంటలకు సిపిఐ సీనియర్ నాయకులు గంగిల్ల లింగారెడ్డి విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించనున్నారని బికెఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం నాయకులు నేదునూరి రాజమౌళి తెలిపారు. మంగళవారం మండలంలోని అనంతసాగర్, మడిపల్లి, సుబ్బయ్య పల్లి, జయగిరి, మునిపల్లి, చింతగట్టు, ఎల్లాపూర్ గ్రామాలలో తిరిగి గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ, వర్ధంతి సభను విజయవంతం చేయాలని వారు కోరారు. అలాగే మే 26,27 తేదీలలో హసన్‌పర్తి మండల కేంద్రంలో జరుగు జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని మడిపల్లిలో గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల సాంబరాజు నేతృత్వాన కరపత్రాలను విడుదల చేశారు. నాయకుడి రాము, వెంకటేష్, సాంబరాజు, సమ్మయ్య, బుర్ర వెంకటేష్, బుర్ర చంద్రమౌళి, జక్కుల ఓదెల్, బుర్ర సుధాకర్, ముద్రవేణి రాజు, జక్కుల బన్నీ, జక్కుల అశోక్, ముంజ రంజిత్, అనిల్, జక్కుల రాజు, జక్కుల రాజ్‌కుమార్,సమ్మయ్య,జంపాల రాము ఉన్నారు.

## బార్‌లకు డ్రా పద్ధతిలో ఎంపిక

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో రెన్యువల్ కాకుండా మిగిలిన నాలుగు 2బీ బార్ లకు సంబంధించి ఇచ్చిన నోటిఫికేషన్ గాను వచ్చిన 491 దరఖాస్తు అభ్యర్థుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా నాలుగింటిని మంగళవారం ఎంపిక చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వచ్చిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో నాలుగు బార్ లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డ్రా తీశారు. వరంగల్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ఈ నెల 29వ తేదీ నుండి మే 10 తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు మంగళవారం అంకురార్పణ జరిగింది. ఉదయం 4గంటలకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన తర్వాత అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాహచనం, నాంది, ఇడహవాచనం, బ్రహ్మకూర్చ హోమం, పంచగవ్వ ప్రాశన, రుత్విగ్వరణ, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణపతి సేవను, సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ప్రతిసర బంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హోమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపారు. అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో మేళ తాళాలతో పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ధ్వజారోహణకు ధ్వజపటాన్ని అత్యంత సుందరంగా తయారుచేసి ఇచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థి గంగ్రాతి వర్షక్కు ఆలయానికి విచ్చేసిన భక్తులు అభినందించారు. ధ్వజారోహణ సందర్భంలో నివేదించిన ప్రసాదాన్ని భుజించడం వలన గర్భదోషాలు తొలగిపోయి సంతానవంతులవుతారని ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు గైనేని రాజన్, జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, గౌరవ సలహాదారు ఈవి శ్రీనివాస్, తోట వెంకటన్న, కనుకుంట్ల రవికుమార్, బక్కి రాజ్‌కుమార్, కందుల సుజనాకాంత్, పాటి శ్రీనివాస్, శ్రీధర్, వొడితెల రాము, సత్యనారాయణ, మాడిశెట్టి వరుణ్, చందు, సతీష్, కుమారస్వామి, ప్రకాష్, కనుక రాములు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు. భక్తుల కావాల్సిన ఏర్పాట్లను దేవాలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ శేషు భారతి చేశారు.

## సీతక్కను విమర్శిస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి:** రాజకీయ బిక్ష పెట్టింది సీతక్కననే సీతక్కను విమర్శిస్తే ఊరుకోమని, ఇప్పటికైన బడే నాగజ్యోతి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కళ్యాణిఅన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మండలాధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో మహిళా ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు.ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి హాజరై ములుగు నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి సీతక్కను విమర్శిస్తూ మాట్లాడే అర్హత కానీ స్థాయి కానీ లేదని హెచ్చరించారు. కళ్యాణి మాట్లాడుతూ బడే నాగజ్యోతి సీతక్కను విమర్శిస్తే పెద్ద నాయకురాలు అవుతాననే భ్రమలో ఉన్నారని, అధికారం కోల్పోయిన దగ్గరి నుండి కొందరు బిఆర్‌ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. బడే నాగజ్యోతికి రాజకీయ బిక్ష పెట్టిందే సీతక్క అనే విషయం మరిచిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.గోవిందరావుపేట మండల మహిళా నాయకులు సూదిరెడ్డి జయమ్మ, గుండెబోయిన నాగలక్ష్మి , చొప్పదండి వసంత, తోకల అహల్య, ల్యాగల అనిత, గురుకు మేరీల, గోపిదాసు వజ్రమ్మ, మిరియాల సోమలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/జనగామటౌన్:** మే డే ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఏఐటీయసీ జిల్లా సమితి సమావేశం గబ్బెట గోపాల్‌రెడ్డి భవనంలో ఏర్పాటుచేయగా జిల్లా ఉపాధ్యక్షులు మోటె శైలం అధ్యక్షత వహించగా శ్రీనివాస్ మాట్లాడుతూ మే 1న జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు తమ యజమాన్యాల అడ్డాల వద్ద జెండాలు ఆవిష్కరించుకుని మేడే అమరవీరులకు స్ఫూర్తి కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో చామకూర యాకూబ్, రాజు, నాగేష్, రాజు, లక్ష్మయ్య, సాయిలు, రాములు, యాదగిరి, నాగరాజు, అచ్చుత్, సుశీల, శ్రీనివాస్, కనకయ్య, సామేలు, కనకయ్య, సోమనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు వేసవి సెలవులివ్వండి




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** అంగన్‌వాడీ ఉద్యోగులకు మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు అంగన్‌వాడీలు మినిస్టర్ క్యాంప్ కార్యాలయం ముందు ధర్నాకు ప్రయత్నించగా పోలీసులు అంగన్‌వాడీలను జిల్లాలో ఎక్కడికక్కడ పెద్దమొత్తంలో అరెస్టు చేశారు. ఇతర జిల్లాలలో కూడా అరెస్టుల పరంపర కొనసాగింది. ఆ తర్వాత కలెక్టర్‌తో చర్చలు జరపాలని పోలీసులు సూచించగా కలెక్టర్ కార్యాలయ ముందు ధర్నా చేసి కలెక్టర్‌తో చర్చలు జరిపారు. ప్రభుత్వం వేసవి సెలవులు ఇవ్వడానికి సానుకూలగా ఉందని సాధ్యసాధ్యాలను పరిశీలిస్తుందని కలెక్టర్ అన్నారు. మంత్రి సీతక్క స్పందిస్తూ ఇతర రాష్ట్రాల్లో సెలవులు ఇచ్చిన జీవోలను పరిశీలిస్తున్నామని తప్పనిసరిగా వేసవి సెలవులు ఇస్తామని దీని కోసం చర్చలకు రావాలని ఆహ్వానించారు. మంత్రి హామీతో ఆందోళన విరమించారు. అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మాట్లాడుతూ రాయినిగూడెంలో జరిగిన అంగన్‌వాడీ పోషన్ పక్వాడ కార్యక్రమంలో సీతక్క పాఠశాలలతో సమానంగా అంగన్‌వాడీ సెంటర్లకు కూడా వేసే సెలవులు ఇస్తామని హామీ కానీ ఆచరణలో సెలవులు ఇవ్వకుండా పాత పద్ధతిలోనే మే నెలలో టీచర్ 15 రోజులు ఆయా 15 రోజులు అంగన్‌వాడీ సెంటర్ నడపాలని సర్క్యూలర్ జారీ చేశారు. మంత్రి హామీని బుట్టదాఖలు చేస్తూ ఈ సర్క్యూలర్ ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలను అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సెలవులు మంజూరు చేయాలన్నారు.అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, సిఐటియూసి జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీలు కెసమ్మక్క, సరిత, జమునారాణి, ధనలక్ష్మి , అరుంధతి, వెంకటరమణ,సడాలు,పార్వతి,సూరమ్మ,నసీమా ఉన్నారు.

## మణికంఠలో అవకతవకలు లేవు

**ప్రజాపక్షం/హాసన్ పర్తి :** హన్మకొండ జిల్లా హాసన్ పర్తి మండలం జయగిరి మణికంఠ కొనుగోలులో ఎటువంటి అవకతవకలు జరగలేదని వెలుగు ఎపిఎం ఆకుతోట ప్రబాకర్ అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో ప్రబాకర్ మాట్లాడుతూ వేయింగ్ మిషన్ లో ఎటువంటి టాంపరింగ్ జరగలేదని పేర్కొన్నారు. జిల్లా తూనికలు, కొలతల అధికారి శ్రీలత నిర్ధారించారని తెలిపారు.కోనుగోలులో ఎటువంటి తేడాలు లేవని రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు.మండలంలో ఐకెపి ఆధ్వర్యంలోమల్లారెడ్డి పల్లి, మడిపల్లి, జయగిరి, పెంబర్తిలో కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పటి వరకు జయగిరిలో 59మంది రైతుల నుండి 3వేల392, పెంబర్తిలో 12 మంది రైతుల నుండి 4.83, మడిపల్లిలో 76మంది రైతుల నుండి11వేల 915, మల్లారెడ్డిపెల్లిలో1.99 క్వింటాళ్ళ కొనుగోలు జరిగిందని మొత్తంగా నాలుగు కేంద్రాలలో 147 మంది రైతుల నుండి 8వేల641క్వింటాళ్ళ దాన్యాన్ని కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

## విశ్రాంత జీవితం, ప్రశాంతంగా గడపాలి



### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితం ప్రశాంతంగా గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తూ, మంగళవారం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ పింగళి అమరేందర్ రెడ్డిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, గృహపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్, అమరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హరితసేన ఆధ్వర్యంలో ఉద్యమంలా మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా గజ్వేల్ హరిత సేన ఆధ్వర్యంలో మంగళవారం సంస్థ జిల్లా అధ్యక్షులు చెప్యాల రాజేశ్వరరావు, గజ్వేల్ శాఖ అధ్యక్షులు అనిల్ మొగిలి సమక్షంలో కారింగుల మానస మహేందర్‌లు ప్రజ్ఞాపూర్‌లోని స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో మొక్కలు నాటారు. తమ పెళ్లిరోజు పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించే బాధ్యత చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా భవిష్యత్తు తరాలకు మెరుగైన వాతావరణం అందించేందుకు గ్రీన్ చాలెంజ్ చైర్మన్, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన చక్కటి కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. రోజు రోజుకు పెరిగిపోతున్న భూ, వాయు, నీటి కాలుష్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపట్టి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఇంత గొప్ప అవకాశం కల్పించిన సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు, గజ్వేల్ బాధ్యులు అనిల్ మొగిలిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పనిచేసే వారికి పార్టీలో అవకాశాలు

### జిల్లా ఎన్నికల పరిశీలకులు ఇనుగాల, ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులలో అవకాశం కనిపిస్తామని, కార్యకర్తలే పార్టీకి పునాది లాంటి వారని వరంగల్ కూడా చైర్మన్, భూపాలపల్లి జిల్లా ఎన్నికల పరిశీలకులు ఇనుగాల వెంకటరామిరెడ్డి, మాసంపెల్లి లింగాజి, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు లు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్ మ్యాప్ ను ఖరారు చేసిందని, కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవుల్లో పెద్దపీట వేయాలని అధిష్ఠానం నిర్ణయించడం, ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పదవులు ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించిందన్నారు. పార్టీలో మండల, బ్లాక్, డీసీసీ పదవుల్లో సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులు ఇవ్వాలని సూచించారని, పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో కీలకమైన సూచనలు చేశారని తెలిపారు. డీసీసీలు, మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, ఎన్ఎస్ఆర్ విద్య సంస్థల అధినేత సంపత్ రావు, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, పట్టణ అధ్యక్షుడు విస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, ఎస్సీవిభాగం నాయకులు దండు రమేష్, దెబ్బట రమేష్, భూపాలపల్లి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు కిష్టయ్య శ్రీదేవి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు, జిల్లా నాయకుల బుర్ర కొమురయ్య, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ సంఘాల అధ్యక పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తిని కొనసాగించాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కార్మికుల హక్కుల కోసం ప్రాణాలు చిందించిన మేడే స్ఫూర్తిని కొనసాగించాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ అన్నారు. కెటికె 5 ఇంక్లైన్‌లో మొదటి షిఫ్ట్‌లో కార్మికుల సమక్షంలో 139వ మేడే సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మోట పలుకుల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన జరిగిన మీటింగ్ నందు కామ్రేడ్ రమేష్ అన్న నూతన కార్మికులను ఉద్దేశించి మేడే యొక్క చరిత్ర, చికాగో అమరవీరుల త్యాగాలను కార్మికులకు వివరిస్తూ ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం మేడేకు కార్మికుల దినోత్సవం సందర్భంగా ఇస్తున్న పీహెచ్డీని తొలగించి విశ్వకర్మ గురువు జయంతి రోజు కార్మికులు పండగ చేసుకోవాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. చరిత్ర మార్చాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని అరికట్టడానికి ఈ 139 వ మేడేను కార్మికులు బయటకు వచ్చి పెద్ద ర్యాలీగా బయలుదేరి అన్ని బస్తీలలో చికాగో అమరవీరుల త్యాగాలకు స్మరిస్తూ వారికి స్ఫూర్తిగా ప్రాణ త్యాగం చేయడం వలన ఇప్పుడున్న తరం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుభవిస్తున్నందున కార్మికులందరూ ఐకమత్యంతో కార్మికుల కోసం పుట్టిన ఎర్రజెండాను గల్లిగల్లిలో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎండి ఆసిఫ్ పాషా, నూకల చంద్రమౌళి, పి.నారాయణమూర్తి, ప్రకాష్, వెంకటేష్, తిరుపతి రెడ్డి, సధాకర్, కొండపల్లి శ్రీను, రాజు, సర్వర్ మియా, పిట్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

**కెటికె ఓసి 3 లో మేడే పోస్టర్ ఆవిష్కరణ**

కేటీకే ఓసి3లో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ విజేందర్ ఆధ్వర్యంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి ఫిట్ సెక్రటరీ, కృష్ణారెడ్డి బ్రాంచ్ నాయకుడు బీ.మహేందర్, వర్క్ ఓర్‌మెన్, హెడ్‌మెన్ శీను బాబు ఇన్స్ట్రక్టర్ రాజబాబు, ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ సర్వే మహేందర్, ఫిట్టర్ వీరయ్య, ఏఐటియుసి నాయకులు ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

**కేటీకే 6ఇంక్లైన్‌లో పోస్టర్ ఆవిష్కరణ**

మేడే పోస్టర్ ఆవిష్కరణ కేటీకే 6 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ పి. శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్, ఏఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ ఏరియా ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, పిట్ కమిటీ, మైన్స్ కమిటి,సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ మరియు కార్మిక వర్గం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులతో సృజనాత్మకత



**ప్రజాపక్షం/కొండపాక :** పాఠశాలల్లో నిర్వహించే సమ్మర్ క్యాంపులతో పిల్లలకు సృజనాత్మకత పెంపొందుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులతో విజ్ఞానం అందుతుందన్నారు. పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో వారి ఇష్టమైన అంశాన్ని ఎంచుకొని నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యేక శిబిరాలు చిత్రలేఖనం, కరాటే, పాటలు నృత్య పోటీలు, గణితం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలు నేర్పనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రం నాగరాణి, స్వరూప రాణి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఆదివాసీల ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నారాయణ డిమాండ్ చేశారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ, జై సింగ్ రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు. తెలంగాణ చత్తీస్గఢ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయన్నారు.అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానన్నారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలన్నారు.రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి చర్చల ప్రతినిధి రాంమూర్తి, భారత్ బచావో ప్రతినిధి జైసింగ్ రాథోడ్, హెచ్.ఆర్.ఎఫ్. ప్రతినిధి భాదావత్ రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల భిక్షపతి మాదిగ, నూనె అప్పారావు, పిడీఎస్యూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్య ఫలితమే తాగు, సాగునీరు కష్టాలు

### గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ నర్సారెడ్డి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం ఫలితంగానే జగదేవ్‌పూర్ మండలంలో తాగు, సాగునీరు కష్టాలు ఏర్పడుతున్నాయని గజ్వేల్ మాజీ ఎంఎల్ఎ టి. నర్సారెడ్డి ఆరోపించారు. మంగళవారం మండలంలోని కొత్తపేటలో తాగు నీటి కోసం నూతన బోరు బావిని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా గజ్వేల్ నియోజకవర్గం నుండి కెసిఆర్ సిఎంగా ప్రాతినిధ్యం వహించినప్పటికీ తాగు, సాగునీటికి శాశ్వత పరిష్కారం చేయకపోవడంతో నేడు మండలంలో నీటి కష్టాలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి పనులను అర్ధంతరంగా నిలిపివేయడంతో గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్న వైనం తమ దృష్టికి రావడంతో సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యాత క్రమంలో తీవ్ర ఇబ్బందులున్న గ్రామాలలో తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసి చెరుకు లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,గ్రామస్థులు ఐలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 365 బి జాతీయ రహదారి అలైన్‌మెంట్ మార్పుకు కేంద్రం అంగీకారం

## ఎంపీ చొరవతో రైతులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గానికి హామీ



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** సూర్యాపేట–సిద్దిపేట మీదుగా సిరిసిల్లకు వెళ్లే 365 జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులకు ఊరటనిచ్చే పరిణామం చోటుచేసుకుంది. ఈ రహదారి ప్రాజెక్టు వల్ల పలు గ్రామాల్లో రైతులకు విలువైన సాగుభూములు కోల్పోవల్సి వస్తుందని ఆందోళన చేసిన పక్షంలో రైతుల పక్షాన మెదక్ ఎంపి రఘునందన్‌రావు చొరవ తీసుకొని రైతుల ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లారు. జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమాశంకర్‌కు వినతి పత్రం అందచేశారు. దుద్దేడ, ఎన్సాన్‌పల్లి, మర్పడగ, బురుగుపల్లి, ఖమ్మంపల్లి, తడ్కపల్లి, చిన్నగుండవెల్లి, పల్లూరు, మల్యాల గ్రామాల్లో రైతులు కోల్పోతున్న భూముల వివరాలను అధికారికి వివరించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కాల్వల నిర్మాణం కోసం ఇప్పటికే భూములు కోల్పోయి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను సుమారు గంట పాటు వివరించి, ప్రత్యామ్నాయ మార్గాలను కూడ అధికారులు ముందుంచారు. రైతులకు భూములు నష్టం కలుగకుండ రాజీవ్‌రాహదారి, సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసందానం చేసే మార్గాన్ని ప్రతిపాదించారు. ఈ అంశాన్ని అధికారులు సానుకూలంగా స్వీకరించి ప్రస్తుతం జరుగుతున్న భూసర్వేలు తాత్కలికంగా నిలిపివేసి, మార్గాన్ని పునఃపరిశీలించి కొత్త అన్‌లైన్‌మెంట్ ప్రతిపాదిస్తామని హామీనిచ్చారు. ఈ హామీతో సంబధిత గ్రామాల్లో రైతుల్లో ఆనందం, ఊపిరీ పీల్చుకున్న బావం నెలకొంది. ఎంపి రఘునందన్‌రావు చూపిన చొరవ రైతుల భవిష్యత్‌కి రక్షణగా నిలిచిందని అన్నదాతలు అభినందిస్తున్నారు. భూములను కోల్పోకుండ మా జీవనాదారాన్ని కాపాడుకునే మార్గం లభించిందని అన్నదాతలు మడుపు రాంరెడ్డి, ఎర్రోళ్ల నర్సింలు, బైరినేని సందీప్ రావు, బొడిగే తిరుపతి, వెల్ల రాజలింగంలు ఎంపి రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, నాయకులు చింత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రియాల్లో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/రామాయంపేట :** మండల పరిదిలోని కాట్రియాల గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి ఆసుపత్రి డాక్టర్ల పర్యవేక్షణలో శిబిరం కొనసాగగా 260మంది రోగులు వివిద రకాల పరీక్షలు చేసుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో షాజీలోద్దీన్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, దేమె యాదగిరి, కాట్రియాల మాజీ సర్పంచ్ శ్యాములు, శ్యాంరెడ్డి, రాజు, చంద్రబోస్, మద్దెల సత్యనారాయణ, తోట శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లు అందజేత



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఐదు ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. మంగళవారం ఠాణాలో ఐదుగురు బాధితులకు ఫోన్లు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఏఎస్సై సంగన్న, కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్, తదితరులున్నారు.

# కార్మిక దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ




**ప్రజాపక్షం/శివ్వంపేట :** మే 1వ తేదిన ప్రపంచ పోరాట కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శివ్వంపేట మండలంలో ఏఐటీసీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్క కార్మిడు మే 1న జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆకుల భిక్షపతి, తదితరులు ఉన్నారు.

# పోలీస్ కళా బృందంతో ప్రజలకు కనువిప్ప



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ డా.అనురాధ ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఐనాపూర్ గ్రామంలో కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరుచుటకు కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురవెల్లి మండల ఎస్ఐ లింగంపల్లి రాజు మాట్లాడుతూ మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని, రోడ్డు యాక్సిడెంట్ పై, ట్రాఫిక్ నిబంధనల గురించి, మహిళా చట్టాలపై, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబంలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనల గురించి, ఆన్లైన్ గేమ్స్ వల్ల నష్టాలను, బెట్టింగ్ గురించి, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మి అకౌంట్ డీటెయిల్స్ గుర్తు తెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకొని జీవితం నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం, సాంస్కృతిక సారధి కళాకారులు బాలు, రాజు, తిరుమల పిన్నింటి రత్నం, శ్యామ్ సుందర్, సనువాల కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మెరుగు కృష్ణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలపై అధికారుల ముందే నిలదీత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 15వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేధిక కార్యక్రమాన్ని అధికారుల అధ్వర్యంలో నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా తమ గ్రామంలో తమ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, టీఏలు కలసి ఉపాదిహామీ పనుల బిల్లులలో రూ.13లక్షల అవకతవకలు జరిగాయని గోమారం గ్రామస్థులు అధికారుల ముందే ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీలచే పనులు చేయించకున్నా పనులు చేసినట్టు డబ్బులు కూలీలను బెదిరించి వారి పేర్ల మీద దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు, ఈజీఎస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి అధికారి రంగాచార్యులు, విజిలెన్స్ అధికారి శ్రీహరి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి సంపత్‌కుమార్‌ఆర్యా, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, సీనియర్ క్వాలిటి కంట్రోల్ అధికారులు జ్యోతి, అరుణ, ఎంపీడీఓ నాగేశ్వర్, ఏపీఓ అనీల్‌కుమార్, నర్సాపూర్ మార్కెట్ కమిటి మాజీ వైస్‌ఛైర్మన్ మాధవ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రుతుప్రేమ

## డిపిఓ దేవకి దేవి



**ప్రజాపక్షం/కొహెడ :** మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రుతుప్రేమ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిపిఓ దేవకి దేవి తెలిపారు.సిద్దిపేట జిల్లా కొహెడ మండలం సముద్రాల గ్రామంలో రుతుప్రేమ కార్యక్రమంలో భాగంగా మెన్ స్ట్రువల్ కప్, క్లాత్ ప్యాడ్‌ల వినియోగంపై మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ దేవకిదేవి మాట్లాడుతూ మానవ మనుగడను శాసించేది రుతుచక్రం అని, రుతుచక్రం లేకపోతే జీవనమే లేదని పేర్కొన్నారు. మహిళ ఆరోగ్యం కాపాడాలని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశంతో ఆరోగ్య వంతమైన సౌకర్యవంతమైన, శాస్త్రీయమైన రుతుచక్రంపై మహిళలకు అవగాహన కల్పించేందుకు ఈ రుతుప్రేమ కార్యక్రమం చేపటినట్లు తెలిపారు. ప్లాస్టిక్ కెమికల్స్ కలిగిన ప్యాడ్ వల్ల మహిళల ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ప్రమాదమన్నారు. క్లాత్ ప్యాడ్స్, మెన్ స్ట్రువల్ కప్ ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. మెన్‌స్ట్రువల్ కప్ 8 నుంచి 10 ఏండ్ల వరకూ వాడొచ్చు అన్నారు. అనంతరం మహిళలకు, యువతులకు ఉచితంగా మెన్ స్ట్రువల్ కప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సెట్విన్ కో ఆర్డినేటర్ అమీనా, ఇంచార్జి ఎంపిఓ శోభ, మహిళ పంచాయతి కార్యదర్శులు నిహారిక, నజియా, వివోఏలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో రామాయంపేట పోలీసులు మంగళవారం మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం రామాయంపేట బీసీ కాలనీకి చెందిన దాకి రామకృష్ణ ఈనెల 21న నిజామాబాద్‌లో పని ఉందని వెళ్లి ఇప్పటి వరకు రాలేదని ఎక్కడ వెతికినా ఆచూకి లబించలేదని రామకృష్ణ బార్య వెంకటలక్ష్మి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు.

# జగదేవ్‌పూర్ నూతన ఎమ్మార్వోగా నిర్మల



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండల తహాశీల్దార్‌గా ఎస్.నిర్మల బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కృష్ణమోహన్ ఇటీవల బదిలీపై వెళ్లడంతో ఇంచార్జీ తహాశీల్దార్‌గా రఘువీర్‌రెడ్డి విధులు నిర్వహించారు. హైదరాబాద్ లోని సిసిఎల్ కార్యాలయంలో సూపరిండెంట్‌గా విధులు నిర్వహించిన నిర్మల పదోన్నతిపై జగదేవ్‌పూర్ తహాశీల్దార్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ కాంగ్రెసు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రెవిన్యూ చట్టం భూభారతిపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు డిప్యూటి తహాశీల్దార్ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జగదేవ్‌పూర్ రైతు వేదికలో నిర్వహించే ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

# అక్రమ ఇసుక డంపుపై కొహెడ పోలీసుల కొరడా



**ప్రజాపక్షం/కొహెడ :** కొహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో రెండు చోట్లలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంపై కొహెడ పోలీసులు వెళ్లి 95 టన్నుల ఇసుకను పట్టుకొని డంపును స్వాధీనం చేసుకొని తదుపరి తగిన చర్య గురించి కొహెడ తహాశీల్దార్‌కు అప్పగించారని పోలీసులు తెలిపారు.

## మత్తు పదార్థాల విక్రయం



### తహసీల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణం విశ్వనాథ్ పెట్ కాలనీలోని పాన్ దుకాణంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఏఎస్పీ రాజేష్ మీనా అక్కడికి చేరుకొని దుకాణంపై తనిఖీలు చేపట్టారు.అనంతరం షేక్ కమర్,షేక్ సోహెల్ అనే వారిని భవిష్యత్తులో ఎలాంటి మత్తు పాదార్థాలు అమ్మకుండా ఉండేందుకు ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు తహసిల్దార్ సంతోష్ ముందు బైండోవర్ చేశారు.

## డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో గల డంపింగ్ యార్డ్ గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురైంది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం అగ్ని ప్రమాదానికి గురైన డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్‌లో అగ్ని ప్రమాద వివరాలను కమీషనర్ వెంకట్ నారాయణ ఇంజనీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను కంపోస్టుగా తయారు చేసే యం త్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు డంపింగ్ యార్డు కు వచ్చే చెత్త వాటిని కంపోస్ట్‌గా మార్చడానికి అవసరమైన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విధానంపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ప్రశ్నించగా అధికారులు సరియైన వివరణను ఇవ్వలేకపోయారు. డంపింగ్ యార్డ్ అగ్ని ప్రమాదంపై సరైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, పట్టణ సీఐ వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినోద్దీన్, మండల అధ్యక్షుడు నాగేశ్వర రావు, నాయకులు తూము శరత్ రెడ్డి, ఆనంపల్లి ఎల్లయ్య, దామోదర్ మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రూరల్ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన ప్రారంభోత్సవాలలో పాల్గొననున్నారు. బుధవారం ధర్పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉదయం పాల్గొనన్నున్నార్నారు. కార్యక్రమాలకు మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావలని కోరారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపం

### విద్యుత్ లైన్ ఏర్పాటుకు రూ.17 వేలు తీసుకొన్న లైన్‌మెన్ మధు

### నిర్లక్ష్యం వహించిన లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని రైతు ఆగ్రహం



**ప్రజాపక్షం/కొండాపూర్ :** విద్యుత్ లైన్ ఏర్పాటుకు రూ. 17 వేల రూపాయలు తీసుకొని రెండేళ్లయిన లైన్ ఏర్పాటు చేయని లైన్మెన్ మధు నిర్ల క్ష్యం వహించినందులకు లైన్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలని రైతు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరుబావి వద్దకు విద్యుత్ లైన్ కావాలని డిడి కొరకు రూ.17 వేల రూపాయలు ఫోన్‌పే రూ. 3000లు తీసుకొని దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యుత్ ఏర్పాటు చేయనందుకు ఈ పరిస్థితి నెలకొంది. మండల పరిధిలోని మన్నాన్ పల్లి గ్రామానికి చెందిన మందుల గోపాల్ రెడ్డి, తండ్రి అంజయ్య, అతను సర్వే నెంబరు 2522 రెండు బోర్లు వేసుకున్నాడు. ఈ గ్రామానికి లైన్‌మెన్ మధు ఉండడంతో మాకు కరెంటు స్థంబాలు, విద్యుత్ లైన్ కావాలని అడగగా డిడి కట్టాల్సి ఉంటుందని దానికి రూ.17 వేలు ఖర్చు అవుతాయని రైతు గోపాల్‌కు తెల్పడంతో తనకుమారుని పోన్‌పే లో నుండి ఫిబ్రవరి 11,2023 సంవత్సరంలో 9989 867303 ఫోన్ నెంబర్‌కు 17 వేలు పంపాడు. అప్పటి నుండి నేటి వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయలేదు. గ్రామాల్లోకి లైన్మెన్ వచ్చినప్పుడు భాదిత రైతు రెండు సంవత్సరాల నుండి అడగగా వారం తరువాత వస్తాయిని తెల్పడాని వివరించారు. నెలరోజులు ఆగండి మీ కాగితాలు సరిగా లేవు ఎల్లాడితే పనులు కావు వచ్చే వరకు ఓపిక పట్టాలని సర్దిచెప్పాడు. ఇదే మాయ మాటలతో రెండు సంవత్సరాలు గడిపాడు. రైతుల పాలిటి ఇంత నిర్లక్ష్యం వహించిన లైన్మెన్‌పై మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశారు.

**మండల విద్యుత్ అధికారి వివరణ**

డిడి అమౌంటు ఎంత ఉంటే అంతే తీసుకోవాలి డిడి రూ 5వేలు, నుండి 7వేల మద్యలో ఉంటుంది. పై అధికారుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయకూడదు. 2023లో నేను కొండాపూర్ మండలానికి రాలేను. విచారణచేసి చర్యలు తీసుకుంటాను అని తెలిపారు.

# వీరశైవ సమాజం చౌకి మఠంలో కుస్తీపోటీలు



**ప్రజాపక్షం /సదాశివపేట :** సధాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 04–04–2025 నుండి 30–4–2025 వరకు వివిధ రకాల సేవ పోటీలు కార్యక్రమాలు నిర్వహించినట్లు అద్యక్షులు చీల మల్లన్న తెలిపారు. అదే విధంగాఅని ప్రాచీనమైనట్టి వంటి మల్లయుద్ధం కుస్తీపోటీలు ఈ సంవత్సరము సదాశివపేట చౌకి మఠం నుందు నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ కనుమరుగవుతున్న కుస్నీ పోటీలను సమాజం పక్షాన మంగళవారం నిర్వహించడ చాలా సంతోషదాయకమన్నారు. కర్ణాటక ,మహారాష్ట్ర ప్రాంతం నుండి పోటీదారులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా 50 గ్రాముల వెండి, ద్వితీయ బహుమతిగా 30 గ్రాములు వెండి, తృతీయ బహుమతిగా 20 గ్రాములు వెండి అభరణాలను వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, బడగామ శ్రీశైలం, కోశాధికారి పులిమామిడి విరేశం,ఉపాద్యాక్షుడు గంటతల బసవ రాజ్, ఉల్లిగడ్డ, నాగన్న సంగమేశ్వర్ పులిమామిడి సుదాకర్, దూది రామశెట్టి ,రాచన్న స్వామి, చందు స్వామి, తుమ్మలపల్లి, శంకర్ నాగిశెట్టి, జంగం మహేష స్వామి మల్లయ్య, స్వామి ఈశ్వర్, అశోక్ స్వామి, నాగభూషణం, సమాజ సభ్యులు పోటీ దారులు ,వీక్షకుల పాల్గొన్నారు.

# నేడే అంగరంగవైభవంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు

### వీరశైవ లింగాయత్ ఎడ్ల బజార్ సమాజం అద్యక్షులు గందితే రాజు



**ప్రజాపక్షం/సదాశివపేట :** సదాశివపేటలో నేడు (బుధవారం) మహాత్మా బసవేశ్వర జయంతోత్సవం సందర్భంగా వీరశైవ లింగాయత్ ఎడ్ల బజార సమాజం తరపున స్థానిక బసవేశ్వర మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని స్వామి వారికి మహారుద్రాభిషేకం, ధ్వజారోహణ, కార్యక్రమం సామూహిక ప్రార్ధన ,మహాత్మా, బసవేశ్వరుని శోభయాత్ర ,బసవేశ్వర డోలారోహణ కార్యక్రాలన్నింటిలో సమాజ సభ్యులందరు పాల్గొనాలని ఎడ్డ బజార్ సమాజం అధ్యక్షులు గందిగే రాజు కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గందిగే రాజు మాట్లాడుతూ మనుషుల మద్య కదలాడిన దైవం స్త్రీ ,పురుష అసమానతనలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని ,బాల్య వివాహాలు ,సతీ సహగమనం, వంటి వాటిని రూపుమాపేందుకు ఆయన కృషి చేశారన్నారు. లోకంలో ఏ దురాచారాలైన స్వార్థపరులు సృషించినవే అంటూ వాటిపై సమరబేరి మోగించిన మానవతవాది సర్వమత సమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించడం జరిగిందన్నారు.

# విచారణ తరువాతే వారసత్వ భూమి పట్టా మార్పిడి



**ప్రజాపక్షం /కొండాపూర్ :** వారసత్వ పట్టా మార్పిడి (పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న వారి గ్రామాలలోకి వెళ్లి గ్రామస్థుల సమక్షంలో తహసీల్దార్ అశోక్ విచారణ చేశారు. ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. మంగళవారం కొండాపూర్ మన్నాన్‌పల్లి, గంగారం , సిహెచ్ కోనాపూర్ మల్లేపల్లి, గ్రామాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విచారణ అనంతరం నోటీసులు అందజేశారు. వారం రోజుల తరువాత పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఏలాంటి అభ్యంతరాలు రాకుండా ఉంటే పట్టా మార్పిడి (పౌతి) చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు దారుని కుటుంబ సభ్యులు కానీ వారసత్వం నుండి ఇలాంటి అభ్యంతరాలు వచ్చిన రిజిస్ట్రేషన్ తిరస్కరించబడుతుందని తహసీల్దార్ అశోక్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని భూ సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామనానరు. ప్రధానంగా రైతులు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ప్రక్రియ జరుగుతుందన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో మంగళవారం నాడు మధ్యాహ్నం సుమారు 2 గం.ల ప్రాంతములో బైంసా టౌన్ ఎస్ఐ కే.గణేష్,సిబ్బంది హెచ్‌సీ అహ్మద్,పిసీఎస్ ప్రమోద్,శరత్,హరిబాబు,బాలజీ,రెవెన్యూ సిబ్బంది నిర్మల్ జిల్లా క్లూస్ టీం లు సంయుక్తంగా నిర్వహించిన రైడ్ లో భాగంగా నిషేదిత గంజాయి అమ్ముతున్న వ్యక్తి ముజామ్మిల్ హుస్సేన్(33),ఇంతకు మునుపు పవార్ వాడి,మలేగామ్,నాసిక్,జిల్లా మహారాష్ట్ర అనే ఒక వ్యక్తిని పట్టుకోవడం జరిగినది.అతను తన చేతిలో ఒక తెల్లటి కవర్ కలిగి ఉన్న ఒక వ్యక్తి పోలీస్ వాహనాలను చూసి పారిపోతుండగా పోలీస్ వారు అతన్ని వెంబడించి పట్టుకొని వారి అధినంలోకి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 1కేజీ,140 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనపరచుకొని అతడిని జూడీష్యల్ రిమాండ్‌కు పంపించడమైనది.

## బోధన్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/బోధన్:** దేశ ప్రజలందరూ సమైక్యంగా ఉండి ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ఉగ్ర వాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నిదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ బాబు మాట్లాడుతూ... కాశ్మీర్‌లోని పహల్గాం వచ్చిన పర్యాటకుల పైన విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28మందిని పొట్టన పెట్టుకున్నారని ఉగ్రవాదులకు మతాలు కులాలు ఏవి పనికి రాదని దేశంలో అల్లకల్లోలం సృష్టించటం ద్వారా ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టి అశాంతిని కలిగించటమే వారి ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ పౌరులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని, అప్పుడే దాన్ని ఎదిరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు నన్నేసాబ్, సీనియర్ నాయకుడు గంగాధర్ అప్ప, నాయకులు మల్లేష్, గంగాధర్, పోశెట్టి, కుమార స్వామి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని అభినందించిన డైరెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అదనపు కమీషనర్ ఖురేష్ అభినందించినట్లు డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి తెలిపారు. నిషేధిత గంజాయి మాదకద్రవ్యాలను గుర్తించి పట్టుబడిన కేసులో మొత్తం 30 కిలోల డ్రై గంజా, ఒక కారు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినందుకు ఈ అభినందనలు అందకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందానికి రూ. 15 వేల నగదు బహుమతిని అందజేసి భవిష్యత్తులో మరిన్ని కేసులను గుర్తించేందుకు కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారన్నారు. బహుమతిని స్వీకరించిన వారిలో సిఐ స్వప్న ఎస్సై రామకుమార్, సిబ్బంది హమద్, అవినాష్, విష్ను, సుఖన్య, శ్యాంసుందర్, సాయికుమార్‌లు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ అసిస్టెంట్ కమీషనర్ ప్రణవని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు పాల్గొన్నారు.

# పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరిగా అమలు చేయాలి

### నెలవారీ నేర సమీక్షలో కరీంనగర్ సిపి గౌస్ ఆలం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించగా పోలీసు అధికారులకు సిపి పలు కీలక సూచనలుచేశారు. స్థానిక సిఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు. డివిజన్ల వారీగా ఏసిపిలు ప్రతి నెల నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సిసిసి ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది లాఠీలు, హెల్మెట్లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎస్‌హెచ్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలి వేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్ పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జిగా నియమించాలని, తిరిగి సెక్టార్లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. తద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. . సమావేశంలో అడిషనల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణ, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్, ప్రొబెషనరీ ఐపిఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఏసిపిలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్, యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్‌బి), మాధవి (ఫంక్షనల్ వర్టికల్స్), వేణుగోపా (సిటిసి), కాశయ్య (సిసిఎస్)లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్‌లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌వోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని అతిపురాతన ఆలయం అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైంది. మహోత్సవంలో భాగంగా బుధవారం నుండి స్వామి వారికి అభిషేకం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురారోపణం, స్థాపిత మండపారాధన, ధ్వజారోహణం, గరుడ కళ్యాణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు వెంకటేశ్వర చార్యులు తెలిపారు. అలాగే గురువారం స్థాపిత మండపారాధన, పంచసూక్త హోమం, భేరితాడన పూజావిధి, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అలాగే శుక్రవారం స్థాపిత మండపారాధన, స్థాపిత హోమం స్వామివారి ఎదురుకోలు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నదానం, మహాపూర్ణాహుతి, ఆశీర్వచనం, సాయంత్రం రథయాత్ర, బలిహరణం, ఉంజల్ సేవ, ఏకాంత సేవ నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లోక రమణారెడ్డి, ధర్మారపు సుధాకర్, బోడ రమేష్ తదితరులు మంగళవారం తెలిపారు.

## అంతర్గాం ఇన్‌చార్జి తహసీల్దారుగా యాకన్న



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల ఇన్‌ఛార్జి తహసీల్దారుగా బి.యాకన్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా యాకన్న పనిచేస్తున్నారు. అంతర్గాం ఇన్‌ఛార్జి తహసీల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. అంతర్గాం తహసీల్దారుగా పనిచేసిన తూము రవీందర్ పటేల్, నా యబ్ తహసీల్దారుగా పనిచేసిన జె.సతీష్‌రావులు సెలవులపై వెళ్లారు. దీంతో కార్యాలయ విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా యాకయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఇన్‌ఛార్జి తహసీల్దారు బి.యాకన్నకు కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

## ఇందిరమ్మ కమిటీ పేరుతో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి హెచ్చరించారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిరెడ్డి మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ కేవలం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ నాయకులు సిఫారసు చేసిన జాబితానే అధికారులు సర్వే చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామని చేసిన వాగ్దానం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, లేని పక్షంలో అర్హులైన లబ్ధిదారులతో పెద్ద ఎత్తున మండల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, బిజెపి నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, బిజిలి సారయ్య, చెర్ల శ్రీనివాస్, గూళ్ల రాజు, గుర్రం శ్రీనివాస్, అమరగొండ రాజయ్య తదితరులున్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డిఆర్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సిసిటివి మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4 ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. 1.40 గంటల లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్‌కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కో ఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపిడిసిఎల్ ఏడిఈఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసిపి మాధవి, అగ్నిమాపక డిఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా వర్తక, వ్యాపారస్తుల బంద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గత మంగళవారం కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్య చేసిన ఉగ్రవాదుల కఠినంగా శిక్షించాలని పెద్ద పల్లి వర్తక వ్యాపారస్తులు పెద్దపల్లి పట్టణంలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక రిఫిజిరేషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష,కార్యదర్శి,కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్ లు మాట్లాడుతూ దాడి సంఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఘటనలో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తున్నామని, అలాగే దాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, ఉగ్ర దాడికి నిరసనగా మంగళవారం రోజున ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఇచ్చిన బంద పిలుపుమేరకు వ్యాపార వర్గాలు కూడా లాక్ డౌన్ మాదిరిగా బందు నిర్వహించారని ,సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదని,తీవ్రవాదాన్ని అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమర వెల్లి జయప్రకాష్, ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కుమార్, కూరగాయల వ్యాపారస్తులు, ఆటో యూనియన్ నాయకులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఏడిఎ అంజని

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎ రువుల దుకాణాలలో నకిలీ మందులు విక్రయిస్తే చర్య లు తప్పవని ఏడి ఏ అంజని హెచ్చరించారు. మంగళవా రం పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలంలోని అడ వి శ్రీరాంపూర్, ఓడేడ్, ముత్తారం గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఏ డి ఏ అంజని ఆకస్మికంగా తనికి చేశారు.అనంతరం మండలం వ్యవసాయ శాఖ అధికారుల తోపాటు,సింగిల్ విండో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ వరి పంట కోసిన తర్వాత ధాన్యంలో 17 శాతం తేమశాతం ఉండేటట్లు ఆరపెట్టాక దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులు నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని శుభ్రపరచుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.గత నాలుగు రోజుల వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ ద్వారా తెలియజేస్తున్న సందర్భంగా రైతులందరూ ధాన్యాన్ని పట్టలతో కప్పి కాపాడుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని సంబంధిత కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు.అంతే కాకడా మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీలో భాగంగా యాజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సూచించారు.ఫెర్టిలైజర్ షాపులలో రికార్డులను సక్రమంగా మెయింటెన్ చేయాలని, రైతులు కొన్న విత్తనాలు, ఎరువులకు రశీదులు అందించాలన్నారు.నకిలీ ఎరువులు,విత్తనాలు విక్రయించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష,ఏపిఎం దొమ్మటి పద్మ, వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి దాసరి ప్రసాద్ గౌడ్, ఏ ఈ వో లు శ్రీలేఖ,హారిక, సి సి తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి లాయర్ల చేయూత

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** చిన్న తనంలోనే కంటిచూపు మందగించి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న బాలికకు యువ లాయర్లు అండగా నిలిచి భరోసా కల్పించిన సంఘటన మద్దునూర్‌లో జరిగింది. చిన్నతనంలో తండ్రి రవిని కూడా కోల్పోగా ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా మారింది. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జెల గంగజల(18) చిన్నతనం నుండే షుగర్ వ్యాధి ఉండడం మూలంగా కంటి చూపును కూడా కోల్పోయింది. అయితే ఆ కుటుంబాన్ని పేదరికం వెంటాడుతోంది. పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయిస్తే కంటి చూపు వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినప్పటికి డబ్బులు లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి. నేలకోనడం కూతురు పరిస్థితి చూసి తల్లి భాధపడడం తప్పా చేసేదేమి లేకుండపోతోంది.దీంతో వీరు ఇంటివద్దనే ఉంటోంది. ఆపరేషన్ చెయించే ఆర్థిక స్తోమత వారికి లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్న ఆమే పరిస్థితిని తెలుసుకున్న మద్దునుర్ కు చెందిన యువ న్యాయవాది గజ్జెల రాజు ఇట్టి విషయాన్ని జగిత్యాల బార్ అసోసియేషన్, తన తోటి అడ్వకేట్స్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే వారు స్పందించి గంగ జలకు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న పేదవారికి ఎంతో కొంత తోచిన విధంగా సహాయం చేయడం సామాజిక భాధ్యతని న్యాయవాదులు తెలిపారు.

## పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిందే కెసిఆర్

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాలనలో ప్రజలను బూటకపు హామీలతో మోసం చేసిందే కెసిఆర్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు విమర్శించారు. ఎన్నికల తర్వాత అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాకుండా ఇటీవల బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరై మరో మారు ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన అంబాల రాజు మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో బూటకపు హామీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని ముఖ్యమంత్రి, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి బూటకపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, జమ్మికుంట మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శిమ్యాకమల్లఅశోక్, కాంగ్రెస్ మడిపల్లి గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం / కోనరావుపేట :** ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. నిజామాబాద్ గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో హామాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హామాలీలకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని త్రాగు నీటి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

**స్వయంగా నీటి రుచి చూసిన విప్, కలెక్టర్:**కోనరావుపేట మండలం మర్తనపేట, గొల్లపల్లి గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్థులతో మిషన్ భగీరథ నీరు సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**నూతన బోర్లు మంజూరు:**కోనరావుపేట మండలంలోని మర్తనపేట 2, గొల్లపల్లి 1, మర్రిమడ్ల 1 నూతన మోటార్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. గొల్లపల్లిలో చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్ ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూశారు. నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లు పరిశీలనకోనరావుపేట మండలంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లు ను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్దిదారులు కలకుంట్ల రమణతో మాట్లాడి మీ ఇల్లు పూర్తయ్యాక వచ్చి చాయి తాగుతానని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్ర భుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున సివిల్ డిపార్ట్మెంట్ ఆర్జీ వన్ లో కార్మికులతో కలిసి మాట్లాడుతున్న సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎ.గౌస్. సోమవారం హైదరాబాద్లో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు ఎం.డి యూసఫ్ తో కలిసి మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, లేబర్ కమిషనర్ లకు ఇచ్చిన వినతి పత్రంలోని అంశాలపై కార్మికుల కు చెప్పడం జరిగిందని, అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి సోమవారం హైదరాబాద్ సిపిఐ ఆఫీస్‌లో ఏఐటియుసి యూనియన్ నాయకత్వం కలిసి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపుపై కనీస వేతనాల సలహా మండలి తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గెజిట్ చేసి మేడే కానుకగా అమలు చేయాలని కోరడం జరిగిందని గౌస్ పేర్కొన్నారు.

# స్వర్ణకారుల వృత్తిని కాపాడండి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వర్ణకారులు గ్రామపంచాయతీ ముందర నిరాహార దీక్ష చేపట్టారు. నేటికీ ఆరువ రోజుకు చేరుకున్నాయి. మాచారెడ్డి మండల స్వర్ణకారులు వివిధ మండలాల స్వర్ణకారులు డాక్టర్ రాజారాం మద్దతు తెలిపి రిలే నిరాహార దీక్షలు కూర్చుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ జగదాంబ జువెల్లర్ షాప్ కు పర్మిషన్ ఇవ్వద్దు షాపును ప్రారంభించొద్దు అని స్వర్ణకార కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని ముస్తాబాద్ మండల స్వర్ణకార సభ్యులు నిరాకరిస్తూ జువెలర్స్ షాప్ కు ఎటువంటి పర్మిషన్ ఇవ్వొద్దని ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇదే కాక కార్పొరేట్ జువెల్లర్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయని స్వర్ణకాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి కార్పొరేట్ జువెలర్స్ షాపు లైసెన్సు పరిమిషన్ ఇవ్వద్దని స్వర్ణకార కడుపులు కొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్వర్ణకార సంఘం చింతోజి బాలయ్య. కృష్ణమూర్తి సత్యనారాయణ ముస్తాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, రమణ, కిషన్, శ్రీనివాస్, మండలాల స్వర్ణకారులు వివిధ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# జమ్ము కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలోని బైసరన్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యను వేములవాడ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం( టియుడబ్ల్యూజే హెచ్ 143) తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ అన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, కార్యవర్గ సభ్యులు జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు, షేక్ రియాజ్, బండి హరీష్, జబ్బార్, జునైద్, శ్యామ్, ఆసిమొద్దీన్, నయీమ్, ఎంఏ.ఇమ్రాన్, ప్రసాద్, ఫాహద్, సోహెల్, షోయబ్, సంతోష్ లు పాల్గొన్నారు.

# పగుళ్లు బారుతున్న సిసి రోడ్డు



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గత సంవత్సర క్రితమే నిర్మించిన సిసి రోడ్డు పగుళ్లు చూపింది. గత సంవత్సరం మర్చిలో 5లక్షల రూపాయల వ్యయంతో ఈ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రధాన రహదారి నుంచి కొత్త గుడిసెల వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. సంవత్సరం కాగానే ఈ రోడ్డు చివరి భాగంలో సుమారు 20 మీటర్ల మేర రోడ్డు మధ్యలో పగిలింది. సంవత్సరానికే రోడ్డు ఈ విధంగా పగుళ్లు చూపడం పట్ల గ్రామస్తులు నుంచి విమర్శలు వినవస్తున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడం తోనే ఇలా పగుళ్లు చూపిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై అప్పటి పంచాయతీ రాజ్ ఎఈ వరలక్ష్మి ని ఫోన్లో వివరణ కోరగా, గతంలో తాను పరిశీలన చేసిన సమయంలో సిసి రోడ్డు బాగానే ఉందని, ఇప్పుడు పగుళ్లు చూపడానికి గల కారణాలను నాణ్యత పరిశీలన అధికారుల బృందం పరిశీలించిందని పగుళ్లు చూపిన రోడ్డుకు సంబంధించిన రికవరీ చేస్తామని తెలిపారు.

# కరాటే పోటీ విజేతకు బ్లాక్ బెల్టు ప్రదానం




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మంకీ ఫస్ట్ కింగూఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమి ఇండియా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులు హైదరాబాద్ నాగోల్‌లో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్. మధున్నయ్య (మదన్ కుమార్), ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డీ డిగ్రీ అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మధునయ్య పర్యవేక్షణలో స్పారింగ్, కటాస్, కర్రసాము, నాన్ చాక్, తల్వార్ విభాగాలలో విన్యాసాలు సాధించిన మాస్టర్లకు వివిధ హోదాలలో బెల్టులు ప్రదానోత్సవం చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పోగుల రంగయ్య బ్లాక్ బెల్ట్ విభాగంలో 2వ డాన్ ఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా రంగయ్య ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మధునయ్య, సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అలుగునూరి రాజారావు, వైస్ ప్రెసిడెంట్ సంకె రవీందర్, జాయింట్ సెక్రటరీ బచ్చాల అంజన్న, ట్రెజరర్ అసాది పురుషోత్తం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సుధాకర్, మధుకర్, మానుపాటి రాజయ్య, మహేంద్రనాథ్ కుమార్, నర్సయ్య లకు ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్‌సిసి కల్నల్‌ను సన్మానించిన ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** నూతనంగా నియమింపబడిన ఎన్‌సిసి కల్నల్ అధికారి ఎ.కె. జయంతను మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్‌లో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యన్‌సిసి విధివిధానాలు చాలా ప్రశంసనీయమైనవన్నారు. పౌరులకు రక్షణ కవచం లాంటివని అభివర్ణించారు. నేటి సమాజంలో విధ్యార్థుల్లో దేశభక్తిని రెట్టింపు ఉత్సాహంతో పెంపొందించాలని, దేశాన్ని రక్షించడానికై అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని, తద్వారా సమాజంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. కల్నల్ జయంత మాట్లాడుతూ అల్ఫోర్స్ పాఠశాలలో యన్‌సిసికి సంబంధించిన ప్రణాళికను చాలా చక్కగా రూపొందించడమే కాకుండా వాటిని సకాలంలో అమలుపరుస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యన్‌సిసి అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక ధార్మిక అభివృద్ధికి కృషి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్రను ప్రెస్‌క్లబ్ నుండి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా లహరిగ్రాండ్ వరకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. గాంధీ చౌరస్తా వద్ద ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లహరి గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్‌కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లోని చురుకుదనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వ విప్‌గా అవకాశం ఇచ్చారన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుందన్నారు. కేసీఆర్ మొన్నటి సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చిత్రీకరించారన్నారు. కేసీఆర్ తన పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సామ్యావాదం కలిగిన పార్టీ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకే గూటి పక్షులని అన్నారు. సోనియా గాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దించిందన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఏఐసిసి ఇచ్చిన సూచనలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు కృష్ణారెడ్డి, పక్రుద్దీన్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కరీంనగర్‌పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, నాయకులు సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, వెలుముల స్వరూప, కాముని వనిత, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, టోనీ, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అన్ని మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.